रजिस्ट्री सं. डि. २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య. డి. 221

Price : Rs. 5-00
మూల్యము : రూ. 5-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं/-१ नई दिल्ली सोमवार २ जूलै १९९० ११ आषाड १९१२ शक खंड ५
No. 1 New Delhi Monday 2nd, July 1990 11th Ashad 1912 Saka Vol. 5
సంఖ్య. 1 న్యూఢిల్లీ సోమవారము 2వజూలై 1990 11వ ఆషాఢ 1912 శక సంపుటము 5

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 25th October, 1989/3rd Kartik 1911 Saka

The Translations in Telugu of the following, namely :—

(1) The Protection of Civil Rights Act, 1955 (Act 22 of 1955), (2) The Cattle Trespass Act, 1871 (Act 1 of 1871) and (3) The Specific Relief Act, 1963 (Act 47 of 1963), are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ.
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ 25 అక్టోబరు, 1989/3వ కార్తీక 1911 శక

ఈ క్రింది చట్టములు, అనగా :—

(1) ది ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్టు, 1955 (1955లోని 22వ చట్టము) (2) ది కేటల్ ట్రెస్‌పాస్ యాక్టు, 1871 (1871లోని 1వ చట్టము) మరియు (3) ది స్పెసిఫిక్ రిలీఫ్ యాక్టు, 1963 (1963లోని 47వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారముక్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

# పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871
## (1871 లోని 1 వ చట్టము)

[13 జనవరి, 1871]

**పశువుల అక్రమప్రవేశమునకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుటకైన చట్టము.**

పశువుల అక్రమప్రవేశమునకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుట సముచితమైనందున; ప్రస్తావన.

ఇందుమూలముగ ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :—

### అధ్యాయము-I

### ప్రారంభిక

[1][1. (1) ఈ చట్టమును పశువుల అక్రమ ప్రవేశ చట్టము, 1871 అని పేర్కొనవచ్చును,] మరియు — నామము మరియు విస్తరణ

(2) ఇది, [2][1956 నవంబరు 1 వ తేదీకి అవ్యవహిత పూర్వము భాగము-బి, రాజ్యములలో చేరియుండిన రాజ్య క్షేత్రములకును,] ప్రెసిడెన్సీ పట్టణములకును, మరియు రాజ్య ప్రభుత్వము ఆయా సమయములందు అధికారిక రాజపత్రములో అధిసూచనద్వారా, దీని అనులుసుండి మినహాయించు స్థానిక ప్రాంతములకును తప్ప, యావద్భారత దేశమునకు విస్తరించును.

[3] (3) x x x x x

2. రద్దు చేయు చట్టము, 1938 (1938 లోని 1 వ చట్టము) ద్వారా రద్దు చేయబడినది. — చట్టముల రద్దు—రద్దు చేయబడిన చట్టములనుగూర్చిన నిర్దేశములు.

3. ఈ చట్టములో :— — అర్థాన్వయఖండము.

"పోలీసు అధికారి" యందు గ్రామ కాపరికూడ చేరియుండును, మరియు "పశువుల" యందు ఏనుగులు, ఒంటెలు, గేదెలు, గుర్రములు, ఆడు గుర్రములు, విత్తులు కొట్టిన గుర్రములు, పొట్టిజాతి గుర్రములు, గుర్రపు పిల్లలు—మగవి, ఆడవి—కంచర గాడిదలు, గాడిదలు, పందులు, పొట్టేళ్లు, ఆడ గొర్రెలు, గొర్రెలు; గొర్రెపిల్లలు, మేకలు మరియు మేకపిల్లలు చేరియుండును [4][మరియు],

[5]["స్థానిక ప్రాధికారి" అనగా ఒక నిర్దిష్ట స్థానికప్రాంతములో ఏవేని విషయములను గూర్చి నియంత్రణమునకు, పరిపాలనకు శాసనముద్వారా ఆయాసమయములయందు అధికారము నిహితము చేయబడిన వ్యక్తుల నికాయము అని అర్థము; మరియు

"స్థానిక నిధి"అనగా స్థానిక ప్రాధికారి నియంత్రణము లేక నిర్వహణాధీనము నందున్న ఏదేని నిధి అని అర్థము].

---

1 మూల పరిచ్ఛేదము 1కి బదులుగా, 1891లోని 1వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 1 ఉంచబడినది.

2 "భాగము 'బి' రాజ్యముల"కు బదులుగా శాసనముల అనుకూలానుసరణము (నెం. 2) ఉత్తరువు, 1956 ద్వారా ఉంచబడినది.

3 ప్రతిస్థితము చేయబడిన ఉపపరిచ్ఛేదము (3), 1914 లోని 10వ చట్టము, పరిచ్ఛేదము 3, అనుసూచి-II చే రద్దుచేయబడినది.

4 1819లోని 1వ చట్టము, పరిచ్ఛేదము 2 ద్వారా చొప్పించబడినది.

5 1887 జనవరి 14వ తేదీ తర్వాత చేయబడిన చట్టము లన్నింటికి వర్తించునట్టి సాధారణ ఖండముల చట్టము,1897 (1897లోని 10వ చట్టము) పరిచ్ఛేదము 3 ఖండము (28)లోని నిర్వచనము చూడుము.